01ATP08F_01ATP08F.qxd 08-09-2025 PM 11:09 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 09 సెప్టెంబర్ 2025 పేజీలు : 04

కూటమి ప్రభుత్వ పండగకు కుస్తీ పడుతున్న కూటమి నేతలు

- పసుపు పండగకు తమ్ముళ్లు భారీ ప్రయత్నాలు
- పోటాపోటీగా నేతల ఫ్లెక్సీలు
- డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఏర్పాట్ల పర్యవేక్షణ
- ఎటుచూసినా మూడు పార్టీల జండాల రెపరెపలు
- మంత్రులు అనంతలనే వారం రోజులుగా మకాం
- భారీ ఎత్తున పోలీసు అధికారులు రాక

కూటమినేతలు పట్టుదలతో ఉన్నారు. జన సమీకరణ కు అన్ని పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నారు. అనంతపురం లో టీడీపీ, జన సేన పార్టీల నేతలు సభకు జనము తరలిరావాలని మైకుల ద్వారా ప్రచారం చేస్తున్నారు..

అనంతపురం, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త బ్యూరో)

జిల్లా కేంద్రమైన అనంతపురంలో రాష్ట్రస్థాయిలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభను ఈనెల 10వ తేదీన నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం నేతలు కుస్తీ పడుతున్నారు. టిడిపి, జనసేన, బిజెపి నేతలు కలిసి కట్టుగా ముమ్మరం చేశారు. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ నేతలు అనంతపురంలో పసుపు పండగ చేసుకునేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అనంతపురం శివారు ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం నుంచి మధ్యాహ్నం నుంచి 3.5 లక్షల మందితో భారీ ఎత్తున నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం నేతలు భారీ సన్నాహాలు చేస్తున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట లోపు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున జన సమీకరణకు కసరత్తు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు ప్రత్యేక బాధ్యతలను మంత్రులు అప్పగించారు. ఏ నియోజకవర్గంలో ఎక్కడ వాహనాలు నిలపాలి, జనాన్ని ఎక్కడ తీసుకురావాలి అన్నది కూడా పక్క ప్లాన్ తో ఎమ్మెల్యేలకు మంత్రులు, ఇతర పార్టీ రాష్ట్ర స్థాయి ముఖ్యులు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ తో పాటు రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్ రెడ్డి, నారాయణ , సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు,తదితరులు అనంతపురంలోని తిష్ట వేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. మంత్రులకు తోడు జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రత్యేక బాధ్యతలు తీసుకొని ముందుకెళ్తున్నారు. జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు , ఇతర నాయకులు మంత్రులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ డిజిపి హరీష్ కు కుమార్ గుప్తా , ఇతర పోలీసు ఉన్నతాధికారులు సభ జరిగే ప్రాంతానికి వచ్చి దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి డి ఐజిలు,ఎస్పీలు, డి ఎస్పీలు ఇతర పోలీసు అధికారులు తరలి వచ్చారు.అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ జగదీష్ తదితర వివిధ విభాగాల జిల్లా అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అనంతపురం శివారులోని శ్రీనగర్ కాలనీ ఎగువ భాగంలో అయ్యప్ప గుడి సమీపంలో ఏర్పాటు చేసే బహిరంగ సభకు భారీ ఎత్తున రేయి పగళ్ళు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులతో పాటు పలువురు అధికారులు కూడా అక్కడే ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. పెద్ద ఎత్తున స్టేజ్ నిర్మాణంతోపాటు జనం కోసం బారికెట్లు ఏర్పాటు చేస్తున్నారు. బహిరంగ సభ, ప్రాంగణం ఏర్పాట్లు దాదాపు పూర్తి కావచ్చాయి. మంగళవారం నాటికి రక్షణ వలయంలోకి సభా ప్రాంగణం చేరుకునే అవకాశం ఉంది. ఇదే సమయంలో అనంతపురం నగరంలో ప్రధాన రహదారులు అటు ఇటు ఫ్లెక్సీలు నిండిపోయాయి. టిడిపి, జనసేన నేతలు పెద్ద ఎత్తున సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తదితర నాయకులకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలు కట్టారు. అదే సమయంలో వామపక్ష పార్టీలు పార్టీ సభలో జరిగినప్పుడు జెండాలు కట్టినట్లు అనంతపురం నగరంలోని ప్రధాన కూడలలో టిడిపి, జనసేన, బిజెపి జెండాలు కూడా కట్టడం గమనించదగ్గ విషయం. బహిరంగ సభ సమయం మరో రెండు రోజులు ఉంది. ఇప్పటికే నగరంలోని పలు రోడ్లు వాహనాలు, జనంతో కిటకిటలాడుతున్నాయి.. బహిరంగ సభ జరిగే ప్రాంతంలో కొన్ని ఇళ్ల ప్లాట్లు నంబర్ రాళ్లు, ఫెన్సింగ్లు లు తొలగించినట్లు బాధితులు చెబుతున్నట్లు తెలియ వచ్చింది. అలాంటి వాటిని సభ తర్వాత సర్వే చేసి ఫెన్సింగ్ వేస్తే బాగుంటుంది. భారీ ఎత్తున వాహనాల పార్కింగ్ కోసం పంటలు ఉన్న వ్యవసాయ భూమిని కూడా అక్కడక్కడ తీసుకున్నట్లు, సంబంధిత రైతులకు నష్టపరిహారం కట్టిస్తామని పార్టీ నాయకులు హామీ ఇచ్చినట్టు తెలియ వచ్చింది. ఏది ఏమైనా అనంతపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆలోచనతో

సూపర్ సిక్స్‌పై.. అసెంబ్లీలో చర్చకు సిద్ధమా..

- సూపర్ సిక్స్ సభతో అనంత దద్దరిల్లాలి
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో పరుగులు తీస్తున్న కూటమి పాలన
- గోరంట్ల మండలంలో త్వరలో ఇంటింటికి కుళాయిలు, నిరంతరం నీళ్లు
- గుడిపల్లి రిజర్వాయర్ నుంచి గోరంట్ల చెరువులకు నీళ్లు తెస్తాం : మంత్రి సవితమ్మ
- అనంత జన సమీకరణ సమావేశానికి హాజరైన ప్రభుత్వ విప్ జీవి ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్చార్జి నరసింగరావు

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రభుత్వ విప్.

గోరంట్ల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా అనంతపురం జిల్లా కేంద్రంలో రాష్ట్ర వ్యాప్త కూటమి ఎమ్మెల్యేలతో సూపర్ సిక్స్.. సూపర్ హిట్ పేరుతో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతున్నామని ఈ సమావేశానికి భారీ ఎత్తున కూటమి శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు. మంత్రి సవితమ్మ తో పాటు నియోజకవర్గ ఇన్చార్జి నరసింగరావు, మరియు జీవి ఆంజనేయులు తదితరుల ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.గోరంట్ల మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో సోమవారం అనంతపురం నగరంలో ఈనెల 10న జరగవు భారీ బహిరంగ సభ కు జన సమీకరణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి కవితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి చేసిన అరాచక పాలన పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శాశ్వత తాగునీటి సమస్య తీరుస్తా... గోరంట్ల మండలంలోని మారుమూల గ్రామాల్లో సైతం ఇంటింటికి కొళాయివేసి నిరంతరం నీళ్లు ఇచ్చే కార్యక్రమం త్వరలో ప్రారంభమవుతుందని అందుకోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని మంత్రి సవితమ్మ స్పష్టం చేశారు. అలాగే సోమందేపల్లి మండలంలోని గుడిపల్లి వద్ద నిర్మాణ దశలో ఉన్న రిజర్వాయర్ పూర్తికాగానే అక్కడ నుంచి గోరంట్ల మండలంలోని అన్ని చెరువులకు నీళ్లు తీసుకొచ్చే కార్యక్రమం సైతం చేపడుతున్నామని ఆమె తెలిపారు. గోరంట్ల మండలం తెలుగుదేశం పార్టీకి ఒక కంచుకోట లాంటిదని పెనుగొండ నియోజకవర్గం లోని అత్యధిక మెజారిటీ ఇచ్చిన మండలం గోరంట్ల మండలము అని అలాంటి సందర్భంలో గోరంట్ల మండల ప్రజల కోసం ఇన్ని నిధులైన విచ్చిస్తామని ఆమె స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో హ్యాండ్ క్రాఫ్ట్ డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, నిమ్మల శ్రీధర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, నిమ్మల చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షులు చంద్ర, గోపాల్ రెడ్డి, పాయల రమణ, రవి మోహన్, శంకర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, నాగే నాయక్, నరేంద్ర రాయల్, చిన్న రాయల్, గిరిధర్ గౌడ్, అజంతుల్లా, ఉమర్ ఖాన్, కక్కల రఘు నాథ్ రెడ్డి, మెడికల్ స్టోర్ శ్రీనివాసులు, జయరాం, రామాంజులమ్మ, కావేరి, నిడిమామిడప్ప, ఉత్తమ రెడ్డి, గట్టు చంద్రశేఖర్ రెడ్డి, రాఘవ నాయుడు, నబీ రసూల్, లక్ష్మీ నరసింహ, సర్పంచ్ నరసింహమూర్తి, చంద్రప్ప, రమణ, తదితరులు పాల్గొన్నారు.

అనంతలో పదో తేదీన సూపర్ సిక్స్ సభకు పోలీసుల ఆంక్షలు

- వాహనదారులకు దారులు మళ్లింపు
- అనంతపురం మీదుగా వెళ్లే ఇతర రాష్ట్రాల వాహనదారులకు కూడా ఇది వర్తిస్తుంది.

అనంతపురం, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త బ్యూరో)

ఈనెల 10 వ తేదీన అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ నేపథ్యంలో ఆ ఒక్కరోజు వాహనదారులు ఈకింది ఆంక్షలు పాటించి పోలీసులతో సహకరించాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. .రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున ప్రజలు అనంతపురం లో నిర్వహించే విజయోత్సవ సభలో పాల్గొనే అవకాశమున్నందున వాహనాల రాకపోకలు కొనసాగేందుకు పోలీసు వారు సూచించిన ఆంక్షలు తప్పకుండా పాటించి సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఈ కింది విధంగా ప్రకటన విడుదల చేశారు. .. ..హైదరాబాద్ నుంచి బెంగళూరు వైపు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియంపేట – బుక్కరాయసముద్రం – నాయనపల్లి క్రాస్ – నార్పల క్రాస్ – బత్తలపల్లి – ధర్మవరం – ఎన్ఎస్ గేట్ – విబీ44 మార్గంలో ప్రయాణించాలి. .కర్నూల్ నుంచి తిరుపతి/చెన్నై వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియం పేట – బుక్కరాయసముద్రం – నాయనపల్లి క్రాస్ – నార్పల క్రాస్ – బత్తలపల్లి – కదిరి – మదనపల్లె మార్గంలో ప్రయాణించాలి. .. ..బళ్లారి నుంచి బెంగళూరు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా చెల్లికేర – తుమ్మూరు – నెలమంగళ – బెంగళూరు మార్గంలో ప్రయాణించాలి. బెంగళూరు నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా ఎన్ఎస్ గేట్ – ధర్మవరం – బత్తలపల్లి – నార్పల క్రాస్ – నాయనపల్లి క్రాస్ – బుక్కరాయసముద్రం – వడియంపేట – ఎన్ హెచ్ 44 మార్గంలో ప్రయాణించాలి. తిరుపతి/చెన్నై నుంచి కర్నూల్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ తప్పించుకుని కదిరి – బత్తలపల్లి – నార్పల క్రాస్ – నాయనపల్లి క్రాస్ – బుక్కరాయసముద్రం – వడియంపేట – విబీ44 మార్గంలో ప్రయాణించాలి. బెంగళూరు నుంచి బళ్లారి వెళ్లే వాహనాలు అనంతపురం తప్పించుకుని బెంగళూరు – నెలమంగళ – తుమ్మూరు – చెల్లికేర మార్గంలో ప్రయాణించాలి....జిల్లా ఎస్పీ జారీ చేసిన ప్రకటన ను బట్టి కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన ప్రయాణికులు, వాహనదారులు అనంతపురం మీదుగా జాతీయ రహదారిపై వెళ్లేవాళ్లు, వెళ్లాలని ఆలోచన ఉన్నవారు ముందస్తుగా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరమైతే ఉంది..

అనంతపురం సభలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడండి

- ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోండి
- రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశం
- అనంతపురంలో పోలీస్ ఉన్నతాధికారులతో డిజీపీ సమీక్ష

అడిషనల్ అడిషనల్ డీజీపీలతో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్న డిజిపి హరీష్ కుమార్ గుప్త

సమావేశంలో పాల్గొన్న డీఐజీలు, ఎస్పీలు ఇతర పోలీసు ఉన్నతాధికారులు

రాష్ట్రస్థాయి పోలీస్ అధికారులకు సీఎం సభ బందోబస్తుపై సమీక్ష సమావేశంలో వివరిస్తున్న జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త బ్యూరో)

సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ ఈనెల 10న అనంతపురంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా , రాష్ట్ర అడిషనల్ డి.జి.పి శ్రీ మధుసూదన్ రెడ్డి (శాంతిభద్రతల విభాగం) తో కలసి అనంతపురం పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం రాత్రి సెక్యూరిటీ రివ్యూ మీటింగ్ నిర్వహించి బందోబస్తు పర్యవేక్షణలో పాల్గొననున్న పోలీసు ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు. సభాస్థలి, వేదిక, హెలీప్యాడ్ , పార్కింగ్ స్థలాల వద్ద బందోబస్తు మరియు హైవే పై ట్రాఫిక్ మళ్లింపు పాయింట్స్ ను సమీక్షించారు. సి.సి కెమెరాల పనితీరు, డ్రోన్స్ తో నిఘాను రివ్యూ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని సెక్టార్ల అధికారులకు సూచనలు చేశారు. మొత్తం బందోబస్తు ప్రణాళికలను పిపిటి ద్వారా జిల్లా ఎస్పి పి.జగదీష్ సమావేశంలో వివరించారు. అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని డిజీపీ అధికారులను ఆదేశించారు. అప్పగించిన విధులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈసమీక్షలో ఆపరేషన్స్ ఐజిపి శ్రీ సి.హెచ్ శ్రీకాంత్, అనంతపురం రేంజ్ డిఐజి డాక్టర్ షిమోషి, డి.ఐ.జి లు సెంథిల్ కుమార్, డాక్టర్ కోయ ప్రవీణ్, గోపీనాథ్ జెట్టి, అమ్మిరెడ్డి, విజయరావు, భూసారపు సత్య ఏసుబాబు, డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి, కేకేఎన్ అన్బురాజన్, ఉమ్మడి అనంతపురం జిల్లాల ఎస్పీలు పి.జగదీష్ , రత్న పాటు పలువురు ఎస్పీలు, ఏఎస్పీలు, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు పాల్గొన్నారు.

అమృత్, స్వచ్ఛభారత్ పథకాలు అమల్లో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది

-చెత్త తరలింపు ప్రక్రియపై సంతృప్తి -ఎమ్మెల్యే దగ్గుపాటి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభితో కలిసి పరిశీలించిన మంత్రి

డంపింగ్ యార్డులో బయో మైనింగ్ పనులను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి, సచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి తదితరులు

అనంతపురం సెప్టెంబర్ 08 ప్రభాతవార్త

అమృత్, స్వచ్ఛభారత్ పథకాలు అమలు చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ప్రస్తుత డంపింగ్ యార్డులో చెత్త తరలింపు ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని, ఇప్పటికే 60శాతం చెత్తను తరలించామని రాష్ట్ర పురపాలక శాఖామంత్రి నారాయణ పేర్కొన్నాడు. సోమవారం ఆయనతో పాటు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభితో పాటు నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామితో కలిసి డంపింగ్ యార్డులో బయోమైనింగ్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చెత్తపై పన్నువేసి 2లక్షల టన్నుల చెత్తను డంపింగ్ యార్డులో పెట్టిందని, వచ్చే నెల 2వ తేదీలోపు చెత్తను పూర్తిగా తొలగించి ఒక అద్భుతమైన పార్కును ఏర్పాటు చేస్తామని, చెత్త తరలింపు ప్రక్రియపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. రూ.10లక్షల కోట్లు అప్పు వున్నప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను సూపర్‌హిట్ చేస్తూ అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ 30ఏళ్ల నాటి డంపింగ్‌యార్డు సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామని, చెత్తను తరలించినట్లు రికార్డుల్లో చూపించి ప్రసుత్త పాలకవర్గం నిధులు కాజేసిందని, మంత్రి నారాయణ చొరవతో చెత్త తరలింపు ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, నగర ప్రజల తరపున ఎమ్మెల్యే మంత్రికి కృతజ్ఞతలు తెలిపాడు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చెత్తను తరలించకుండా నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం ఆ చెత్తను దాదాపు 90శాతం తొలగించేశామని, రాష్ట్రంలో 6 క్రష్‌వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు తీసుకొస్తున్నామని, చెత్త తరలింపులో దేశంలోనే రోల్ మోడల్‌గా నిలుస్తున్నామని, ప్రతి పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మారుస్తున్నామన్నాడు.

కడప మహానాడు కంటే అనంతపురం గ్రౌండ్ రెట్టింపు స్థాయిలో ఉంటుంది

- ఇది ప్రజల కృతజ్ఞత సభ
- పథకాల పట్ల ఇంటింటా ప్రజల వ్యక్తం చేస్తున్నారు
- మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడి

సమావేశంలో మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్, నారాయణ, అనగాని ప్రసాద్ తదితరులు

అనంతపురం, సెప్టెంబర్ 8, (ప్రభాతవార్త బ్యూరో)

కడప మహానాడు కుమించి అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, కడప సభ కంటే అనంతపురం సభ గ్రౌండ్ రెట్టింపు స్థాయిలో ఉందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల య్యావుల కేశవ్ వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రభుత్వం అమలు చేసినందుకు, నూరు రోజుల్లోనే హంద్రీ నీవా కాలవ వెడల్పు, లైనింగ్ చేసినందుకు జిల్లా ప్రజలు సంతోషంగా ఉన్నారని, అందుకు కృతజ్ఞతగా ప్రజలు అనంతపురం సభను విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నారని మంత్రి తెలియజేశారు. అనంతపురంలో ఈ నెల 10న సూపర్ సిక్స్ విజయోత్సవ సభ సభకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం మధ్యాహ్నం పలువురు రాష్ట్ర మంత్రులు నారాయణ, అనగాని ప్రసాదు, గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు దగ్గుబాటి ప్రసాద్, ఎమ్మెస్ రాజు, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఇతర అధికారులతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. సభాస్థలితోపాటు ప్రజల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా సభాస్థలి వద్ద మంత్రి పయ్యావుల కేశవ్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత జరుగుతున్న ఈ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటుందన్నారు. తమ కార్యకర్తలు నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆహ్వానిస్తుంటే ఎంతో సంతోషంగా ఈ సభకు వస్తామని చెప్తున్నారు అన్నారు. బిజెపి, జనసేన, టిడిపి క్షేత్రస్థాయి నుంచి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరవుతారన్నారు .సూపర్ సిక్స్ హామీలతో పాటు అనంతపురం జిల్లాకి లైఫ్ లైన్ గా ఉన్న అందరిని కాలువను వందరోజుల్లోనే వెడల్పు చేసి రెట్టింపు స్థాయిలో నీరు తీసుకొస్తున్నాము అన్నారు. ప్రజల ఆనందం ఈ సభలో మనకి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది అన్నారు.

అటెండెన్స్ వేయడంలో టీచర్ల నిర్లక్ష్యం...!

- అటెండెన్స్ కు దూరంగా 383 మంది టీచర్లు ఆయా పాఠశాలల హెచ్ఎంలు
- ఎంఈఓల నిర్లక్ష్యమే కారణం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఉపాధ్యాయులు పాఠశాలల పని వేళలను కచ్చితంగా పాటించడానికి కూటమి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. కానీ గత కొన్ని రోజులుగా వందలాది మంది ఉపాధ్యాయులు అటెండెన్స్ వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆయా పాఠశాల హెచ్ఎం లతోపాటు మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు కూడా పర్యవేక్షణ చేయకుండా గాలికి వదిలేశారు. జిల్లాలో 1650 ప్రభుత్వ పాఠశాలల్లో 9498 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. అలాగే 976 మంది నాన్ టీచింగ్ సిబ్బంది కూడా పనిచేస్తున్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు ఉదయం 9 గంటలకు లీప్ యాప్ లో అటెండెన్స్ హాజరు వేయాల్సి ఉంది. తిరిగి పాఠశాలల సమయం ముగిసినప్పుడు అటెండెన్స్ వెయ్యాల్సి ఉంది. అదేవిధంగా నాన్ టీచింగ్ సిబ్బంది ఉదయం 10:30 గంటలకు, తిరిగి సాయంత్రం పాఠశాలలు ముగిసే సమయానికి అటెండెన్స్ వేయాల్సి ఉంది. కానీ ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుండి నేటి వరకు ప్రతిరోజు వందలాది మంది ఉపాధ్యాయులు యాప్ లో అటెండెన్స్ వేయడం లేదు. అందులో భాగంగా ఈనెల 8వ తేదీ (సోమవారం) మధ్యాహ్నానికి 383 మంది ఉపాధ్యాయులు అటెండెన్స్ వేయలేదు. అందులో పామిడి మండలం 13.94 శాతం, గుత్తి లో 11: 62 శాతం, గుమ్మగట్ట లో 6.31 శాతం, అనంతపురంలో 5.25 శాతం, గుంతకల్లులో 4.77 శాతం, కుదేరులో 4.1 శాతం, బుక్కరాయసముద్రంలో 4.15 శాతం, తాడిపత్రిలో 4.03 శాతం, బ్రహ్మసముద్రంలో 3.65 శాతం, కనేకల్ లో 3.64 శాతం, రాయదుర్గంలో 3.52 శాతం, సెట్టూరులో 3.21 శాతం, కుందుర్పి లో 3.08 శాతం, పెద్దవడుగూరు లో 2.86 శాతం, విడపనకల్లు లో 2.86 శాతం,

మిగతా 3లో....

ఆలయ చైర్మన్‌గా నవీన్ చంద్ర ప్రమాణ స్వీకారం

నాయకుల అభినందనలు

హిందూపురం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ప్రమాణస్వీకారం చేస్తున్న నవీన్ తదితరులు

హిందూపురం ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన పేట శ్రీ వెంకటరమణ స్వామి దేవాలయం కమిటీ ట్రస్ట్ చైర్మన్ గా నవీన్ చంద్ర భగీరథి సోమవారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అదేవిధంగా కమిటీ ఇతర

నూతన కమిటీ, నాయకులు

ప్రతినిధులు కూడా ప్రమాణం చేశారు. దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వీరందరితో ఆలయంలో ఉదయం ఈ కార్యక్రమం నిర్వహింప చేశారు. ఈ సందర్భంగా నవీన్ మీడియాతో మాట్లాడుతూ దేవదేవుని ఆశీస్సులతో తనకు మరోసారి కీలకమైన బాధ్యతలు లభించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది డిసెంబర్ లో జరగనున్న వైకుంఠ ఏకాదశి పర్వదినం గతాని కంటే భిన్నంగా అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రకటించారు. ప్రమాణ స్వీకారం చేసిన నూతన కమిటీ ప్రతినిధులను ఎమ్మెల్యే కార్యదర్శి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే పి ఎ బాలాజీ, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు జె పి కే రాము, వాల్మీకి కార్పొరేషన్ ఆనంద్, మంగేష్, నిమ్మకాయల రాము, కౌన్సిలర్ రాఘవేంద్ర, పవన్ కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.

కంబదూరులో మాజీ ఎమ్మెల్యే కూతురు ప్రేమ లీలావతి సంతాపం

సనివాళులర్పించిన రాజకీయ నాయకులు,కుటుంబ సభ్యులు

కంబదూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

దివంగత మాజీ ఎమ్మెల్యే శాంతప్ప కూతురు ప్రేమ లీలావతి సంతాప సభను కంబదూరు మండల కేంద్రంలోని ఆమె స్వగృహం నందు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ ప్రముఖులు, కుటుంబ సభ్యులు ప్రేమలీలావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పలువురు మాట్లాడుతూ ఆమె సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కేబీ శ్రీధర్, వైసిపి మహిళ నేత చందన శివాజీ, ప్రేమ లీలావతి కుమారులు శివ ప్రసాద్, వెంకటేశులు ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి, యువ నాయకులు ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు భారీగా తరలి రండి

కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు

బ్రహ్మ సముద్రం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న కన్వీనర్

స్థానిక శాసన సభ్యులు అమిలి నేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు బ్రహ్మ సముద్రం మండల కేంద్రం నందు శ్రీ శక్తి భవనం నందు కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నేతలు సమావేశాన్ని ర్భించబడింది ఈ సందర్భంగా కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు సభలో ప్రసంగిస్తూ అనంత పురం పట్టణం నందు సెప్టెంబర్ 10 తేదీన నిర్వహించ

కార్యక్రమానికి హాజరైన అధికారులు నాయకులు

నున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్య క్రమంలో లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు హాజరుకానున్న భారీ సభకు మండలంలోని ప్రజలు మహిళలు హాజరై కార్య క్రమం ను విజయ వంతం చేయాలని కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు మండలంలోని తెలుగు దేశం పార్టీ కార్య కర్తలు నేతలు.మండల టిడిపి లీడర్ లు. స్టోర్ డీలర్లు.యానిమేటర్లు.యన్ ఆర్ఈజిసి సిబ్బంది వెలుగు సిబ్బంది.ప్రతి ఒక్కరు కస్టపడి ప్రజలను భారీసంఖ్యలో సభకు తరలించాలని కోరారు. ప్రత్యేకం గా మన బ్రహ్మ సముద్రం మండల నిండే అధిక సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లాలని సూచించారు ఈ కార్య క్రమంలో మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు.జడ్ పి టి సి ప్రభావ తమ్మ. తహసీల్దార్ సుమతి. ఎంపీ డిఓ రంగ నాయకులు ఎ పీఎం నారప్ప.మాజీ కన్వీనర్ వెంకటేశులు.సింగిల్ విండోఅధ్యక్షుడు అంకె ఓబులేసు.డీలర్లు యానిమేటర్లు.ఫీల్డ్ అసిస్టెంట్లు. యన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది.మండల టిడిపి నాయకులు కార్యకర్తలు విలేజ్ కమిటీ నేతలు బారీగా హాజరయ్యారు.

పాముకాటుతో 6ఏళ్ల చిన్నారి బలి

బ్రహ్మ సముద్రం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

పాము కాటుతో మృతి చెందిన బాలిక

మండల పరిధిలోని భూడిమేపల్లి గ్రామము నందు 6ఏళ్ళ చిన్నారి హేమశ్రీ పాముకాటుతో మృతి చెందిన విషయం వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే బుడిమేపల్లి గ్రామమునకు చెందిన హరిజన బడిగే మల్లికార్జునమరెక్కల కుమార్తె హేమశ్రీ నీ ఈ నే ల 5వ తేదీన పాముకాటుకు గురి అయింది హుటాహుటిన కళ్యాణ దుర్గం అర్ డి టి వైద్య శాలకు తరలించగా మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ వైద్య శాలయందు అడ్మిట్ చేశారు మూడురోజులుగా చికిత్స పొందుతూ ఈ రోజు మృతి చెందింది .మల్లికార్జున ముగురు.సంతానము.ఇద్దరు కుమార్తెలు ఒక బాబు మృతిచెందిన హేమ శ్రీ పెద్దకుమార్తె కావడం విశేషం చిన్నారి మృతి చెందడంతో తల్లి తండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

ఆలయానికి రూ. 2,01,116 విరాళం



విరాళామందిస్తున్న భగీరథ నవీన్

హిందూపురం టౌన్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

హిందూపురంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి పేట శ్రీ వెంకటరమణ స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు భగీరథినవీన్ రూ.2,01,116/ విరాళంఅందించారు. సోమవారం ఈ మేరకు దేవాలయం కమిటీ సభ్యులకు విరాళాన్ని అందజేశారు.

మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మృతి

హిందూపురం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

రవికుమార్ (ఫైల్ ఫోటో)

మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రవికుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. 2007 లో ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి కౌన్సిలర్ గా గెలుపొందారు. ఆ తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేశారు. సి అండ్ ఐ జి మిషన్ చర్చ్ అధ్యక్షులుగా, హిందూపురం స్టోర్ డీలర్ల సంఘం అధ్యక్షులుగా కూడా సేవలందించారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నేత గుడ్డంపల్లి వేణురెడ్డి, ఎమ్మెల్యే బాలకృష్ణ రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు, బాలాజీ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఆనంద్, మంగేష్ తదితరులు, సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రమేష్, జనసేన పార్టీ హిందూపురం మండల అధ్యక్షులు చక్రవర్తి తదితరులు నివాళులర్పించారు. రవికుమార్ సోదరుడు లైఫ్ వరల్డ్ ఉదయకుమార్, కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ఓదార్చారు. పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు, కుల మతాలకతీతంగా ప్రజలు తరలివచ్చి రవికుమార్ మృతదేహానికి నివాళులర్పించారు

సూపర్ సిక్స్, సూపర్ హిట్ సమావేశంపై మంతనాలు

డి.హిరెహాళ్ సెప్టెంబరు 8 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్

ఓవైపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తూ మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్న సూపర్ 6 సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతం పై అధికారులు, నాయకులు మంతనాలు జరిపారు. సోమవారం డి. హిరెహాళ్ మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎంపీడీవో దాస్ నాయక్, ఈవోపీఆర్డి యోగానంద, తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, తెదేపా మండల క్లస్టర్ ఇంచార్జ్, ఎంపీటీసీ గంగాధర ఇతర శాఖల అధికారులతో కలిసి సీఎం, డిప్యూటీ సీఎం కొణదల పవన్ కళ్యాణ్ పాల్గొననున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు మండలం నుండి జనంను తరలించే విషయమై చర్చించారు. మరోవైపు ఈ చర్చల సమయంలోనే వివిధ సమస్యలపై పిజిఆర్ఎస్ కు ఫిర్యాదుల అర్జీలతో వచ్చిన వారి అర్జీలను స్వీకరిస్తూ అందిన అర్జీల సమస్యలను చర్చిస్తూ సులువుగా పరిష్కారం అయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు తాసిల్దార్ సూచించారు. మండలం నుండి 34బస్సుల్లో సీఎం, డిప్యూటీ సీఎం సభకు జనంను తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చిస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలను సభకు తరలించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణకిషోర్ రెడ్డి, ఎంఈఓ వేణుగోపాల్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమారాణి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత పోరు పోస్టర్లు ఆవిష్కరణ

గుమ్మఘట్ట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

పోస్టర్లు ను ఆవిష్కరిస్తున్న వైకాపా నాయకులు

రాయదుర్గం నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి ఆదేశాల మేరకు. రైతన్నలకు తోడుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు చేపట్టనున్న అన్నదాత పోరుకు సంబంధించి పోస్టర్లను గుమ్మఘట్ట లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించిన వైసిపి మండల కన్వీనర్ లక్ష్మీ కాంత్ రెడ్డి , మరియు గోనబావి ప్రతాపరెడ్డి కె.పి దొడ్డి రమేష్ గుమ్మఘట్ట కృష్ణ మీనా రాఘవేందర్ రెడ్డి చన్నమల్లప్ప గోనబావి రాజేష్ నేత్రపల్లె వేమిరెడ్డి గుమ్మగట్ట అనంతరెడ్డి గోనబావి ఖాజా హుస్సేన్ మహేందర్ తిప్పేస్వామి ఉమేష్ రుద్ర ఎల్లప్ప ఎర్రిస్వామి సురేష్ రాజేష్ వీరారెడ్డి సత్తి గుమ్మఘట్ట మండలం వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ముఖ్య నాయకులు అభిమానులు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు పాల్గొని ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వైకాపా మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కష్టాలు వర్ణణాతీం. గతఏడాది అతివృష్టి, అనావృష్టితో నష్టపోయారు. అనంతపురం జిల్లాలో గత ఖరీఫ్, రబీలో వర్షాభావ పరిస్థితులతో పంటలన్నీ దెబ్బతిన్నాయి. పెట్టుబడి కూడా తిరిగిరాలేదు. ప్రభుత్వం ఆదుకోలేదు. ఈ ఏడాది ప్రకృతి కరుణ లేదు.. ప్రభుత్వ సహకారం లేదు. ఫలితంగా రైతులు రోడ్డెక్కే పరిస్థితి వచ్చింది. గత ఏడాది కంటే ఎక్కువ యూరియా పంపించామని చెబుతున్నా ఇంకా యూరియా కొరత వేధిస్తోంది. యూరియా కోసం ఎక్కడ చూసినా రైతులు బారులు తీరుతున్నారు. రైతు సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో నేడు కళ్యాణదుర్గం వాల్మీకి సర్కిల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామని రాయదుర్గం నియోజకవర్గం రైతులు, 5 మండల కన్వీనర్లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, సర్పంచులు, టౌన్ కౌన్సిలర్లు, అనుబంధ విభాగ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, ఇతర ముఖ్య నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీ ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త

లక్ష్మీదేవి (ఫైల్‌ఫోటో)

చిలమత్తూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

చిలమత్తూరు మండల కేంద్రంలోని ఎస్‌సి కాలనీలో దారుణం చోటు చేసుకొంది. మద్యం మత్తులో లక్ష్మీదేవి (35) అనే మహిళను ఆమె భర్త రాఘవేంద్ర గొడ్డలితో నరికి చంపాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఆదివారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన రాఘవేంద్రకు భార్య లక్ష్మీదేవితో గొడవ జరిగిందని, దీంతో కోపోద్రిక్తుడై గొడ్డలి వేటుతో హతమార్చినట్టుగా తెలుస్తోంది. భార్య కూలిపై ఆధారపడి, మద్యానికి బానిసై డబ్బులు ఇవ్వలేదన్న కారణంతో హత్య చేసినట్టుగా తెలిసింది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చిలమత్తూరు పోలీసులు తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి

సమావేశంలో మాట్లాడుతున్న రామ్మోహన్ చౌదరి

కంబదూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ కార్యక్రమంలో భాగంగా ఈనెల 10న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా కేంద్రానికి వస్తుండడంతో సీఎం పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో కలిసి టిడిపి నాయకులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సీఎం సభకు భారీగా తరలిరావాలని వారు కోరారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ అధికారులతో సమావేశమై ముఖ్యమంత్రి పర్యటనపై చర్చించారు.పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ అధికారులంతా సమిష్టి కృషితో పనిచేసి సీఎం సభను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివన్న ,మాజీ ఎంపీపీలు లక్ష్మీనారాయణ, దండ వెంకటేషులు, మాజీ సర్పంచ్ శ్రీరాములు, సింగిల్ విండో అధ్యక్షుడు బాబయ్య, సీనియర్ నాయకులు ఆవులు తిప్పే స్వామి, సురేంద్ర , పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన తహశీల్దారు అనిల్‌కుమార్

బెలుగుప్ప, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

గోడౌన్‌లో నిల్వ ఉన్న బస్తాలను పరిశీలిస్తున్న తహశీల్దారు

బెలుగుప్ప మండల కేంద్రంలో తహశీల్దారు అనిల్‌కుమార్, వ్యవసాయ అధికారి పృథ్యుసాగర్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. గురుశ్రీ ఎంటర్‌ప్రైజర్స్, గుండ్లపల్లి గ్రామంలో కీర్తి ఫెర్టిలైజర్స్ గోడౌన్లలో నిల్వ ఉన్న బస్తాలను పరిశీలించి స్టాక్‌కు సంబంధించిన రిజిస్ట్రార్లు, నిల్వ ఉన్న బస్తాలను సరిగా ఉన్నాయా లేవా అని తెలుసుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వం ధర ఎంత ఉంటే అంతే రైతులతో తీసుకోవాలని లేనిచో ఈ దుకాణాలపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నరసాపురం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో 277 బ్యాగుల యూరియాను నిల్వ ఉన్నాయని, వీటిని విఆర్ఓ,గ్రామ వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ రాజశేఖర, గ్రామ వ్యవసాయ అధికారి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న తహశీల్దారు

అగళి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న తహశీల్దారు

మండలంలో ఎరువుల కొరత లేదని రైతులకు అవసరమైన ఎరువులను అందజేస్తామని తహశీల్దారు సుబ్బారావు, ఏఓ నాగరాజు తెలిపారు. అగళి రైతు సేవా కేంద్రంలో రైతులకు ఏఓ నాగరాజు, తహశీల్దారు సుబ్బారావు ఎరువులను పంపిణీ చేశారు. రైతులు బయట ఎక్కువ ధరలు పెట్టి కొనవద్దని, ఎరువుల అమ్మకం దార్లు కూడా రైతుల నుంచి ఎక్కువ ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదమరిచారా...అంతే సంగతులు

గుత్తి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మ్యాన్ హోల్‌లో వాహనం ఇరుక్కున్న దృశ్యం

గుత్తి పట్టణంలో రద్దీగా వుండే కటిక బజారుకు వెళ్లే రహదారిలో ఓ మ్యాన్ హోల్‌కు కప్పు లేకపోవటంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రెండు అడుగుల మేర వుండే ఆ మ్యాన్ హోల్‌లో ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఇరుక్కుని వాటిలో ప్రయాణించేవారు గాయాల పాలవుతున్నారు. ఈ వ్యవహారంపై మున్సిపల్ ఏఈ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఫలితం శూన్యమైంది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి, ఆ మ్యాన్ హోల్‌కు మూత వేయించాలని, ప్రజలను ప్రమాదాల బారి నుండి కాపాడాలని కోరుతున్నారు.

గుత్తిలో సిపిఐ ధర్నా

గుత్తి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

రైతులందరికి సరిపడా యూరియాతో పాటు, అవసరమైన క్రిమిసంహారకమందుల కొరత లేకుండా పంపిణీ చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రామదాసు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎకరాకు 200 కిలోల యూరియా చొప్పున ఐదు బస్తాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెటింగ్ వ్యవస్థను అరికట్టాలని కోరారు. అనంతరం తహశీల్దార్ పుణ్యవతికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజుయాదవ్, వెంకటరాముడు, వెంకటనాయక్, మధుసూదన్‌రావు, డేనియల్, గోపాల్, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ నాయకులు ధర్నా చేస్తున్న దృశ్యం

"అన్నదాత పోరు" పోస్టర్లను ఆవిష్కరించిన వైకాపా నాయకులు

అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

చిలమత్తూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక వేణురెడ్డి సూచనలు మేరకు మండల వైకాపా నాయకులు సోమవారం "అన్నదాత పోరు" పోస్టర్లను ఆవిష్కరించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతన్నలకు బాసటగా ఈ నెల 9న జరగనున్న ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై "అన్నదాత పోరు" కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను వైకాపా మండల కన్వీనర్ ఎస్.రామకృష్ణారెడ్డి, మండల వైకాపా నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ ఎస్.రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 9న పెనుకొండలోని ఆర్డీఓ కార్యాలయం వద్ద జరుగు అన్నదాత పోరు కార్యక్రమానికి మండలం వ్యాప్తంగా వున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్.రామకృష్ణరెడ్డి, మద్దిపి లక్ష్మినారాయణ, దివాకర్‌రెడ్డి, చిన్నప్పయ్య, ఆయుబ్, ఎంపిటిసి ఆదినారాయణప్ప, శంకర్‌రెడ్డి, నైముల్ల, భాస్కర్‌రెడ్డి, ఈశ్వర్, రియాజ్, వెంకటప్ప, శివ, ఆదర్శరెడ్డి, సాయినాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పదిలమైన ఆస్తి విద్య

-ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు

చిలమత్తూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

పదిలమైన ఆస్తి ఏదైనా వుందా అంటే అది కేవలం విద్య అని, సమాజం అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య అన్నారు. సోమవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉర్దూ జెడ్‌పి హైస్కూల్‌లో గురుపూజోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పలువురు టిడిపి నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు మాట్లాడుతూ గురువు మార్గదర్శకత్వమే సమాజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళుతుందని, ఇలాంటి ఉపాధ్యాయుల సేవలను గుర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. పలువురు వక్తలు తమదైన శైలిలో సమాజంలో విద్య ప్రాముఖ్యత, ఉపాధ్యాయుల పాత్రపై కీర్తి తెన్నులపై మాట్లాడడం ఆకట్టుకోగా, ఉపాధ్యాయుల సేవలకు కొలమానం లేదన్నారు. ఈ సందర్భంగా మండలంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నౌషాద్ అలీ (దేమకేతేపల్లి), సుబ్రహ్మణ్యం (అప్పనపల్లి), నంజప్ప (కొత్తచామలపల్లి), గిరిజమ్మలను ఘనంగా సన్మానించారు. వారికి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేస్తూ విద్యా రంగానికి అంకితభావంతో సేవలందిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు హనుమంతరెడ్డి, సోలమన్, కోఆర్డినేటర్ రంగారెడ్డి, లక్ష్మినారాయణయాదవ్, టిడిపి వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, గౌరీశంకర్, నందీశప్ప, అంజినప్ప, సింగిల్ విండో డైరెక్టర్ చెన్నమ్మ, ఉపాధ్యాయులు అలీముల్లా, శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, రవికుమార్, సుందర్‌రాజు, లక్ష్మీపతి, టిడిపి మండల యువజన అధ్యక్షుడు మల్లి, నాయకులు విశ్వనాథ్, శివప్ప, నారాయణస్వామి, గంగాధర్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత పోరు గోడపత్రికలు ఆవిష్కరణ

లేపాక్షి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఈనెల 9న పెనుకొండలో జరగనున్న ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరు కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను వైకాపా నాయకులు, కార్యకర్తలు ఆవిష్కరించారు. లేపాక్షి మండల వైకాపా కన్వీనర్ నిస్సార్‌అహమ్మద్ ఆధ్వర్యంలో లేపాక్షిలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కన్వీనర్ నిస్సార్ అహమ్మద్, ఉపాధ్యక్షుడు అంజన్‌రెడ్డిలు మాట్లాడుతూ వైకాపా హయాంలో రైతులకు ఎలాంటి సమస్యలు లేవన్నారు. అవసరమైన ఎరువులను ఇవ్వడం జరిగిందన్నారు. అయితే కూటమి పాలనలో ఎరువుల కొరతతో రైతులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నెల 9న పెనుకొండ ఆర్డీఓ కార్యాలయం ముందు అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వైకాపా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

కల్లూరులో యూరియా పంపిణీ

-యూరియా పంపిణీని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ

లేపాక్షి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

యూరియా పంపిణీ చేస్తున్న అధికారులు

మండలంలోని కల్లూరు రైతు భరోసా కేంద్రంలో సోమవారం తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఏఓ శ్రీలతల ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేశారు. 140 బస్తాలు కల్లూరు ఆర్‌బికేకి చేరింది. ఈ నేపథ్యంలో పోలీసుల బందోబస్తు మధ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ మండలానికి అవసరమైన యూరియా ప్రభుత్వం నుండి మంజూరయిందన్నారు. ప్రతి ఆర్‌బికేలోను యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రెండు ర

తొలగించిన ఎస్సీ, ఎస్టీ వర్కర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి
- సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ కే విజయ్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో గత ఏడు సంవత్సరాల నుంచి అతి తక్కువ వేతనముతో గెస్ట్‌గా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలు వంట మనుషులు, స్వీపర్లుగా పని చేస్తున్నవారిని తొలగించడం అన్యాయమని సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ కే విజయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తొలగించిన వర్కర్లతో కలిసి ఆయన అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వీరిని తొలగించి కొత్తవారినీ తీసుకున్నారు ఇది చాలా బాధాకరం. గత నెలలో జిల్లా కలెక్టర్‌ని కలిసినప్పుడు ప్రస్తుతం పని చేసిన వాళ్లను తొలగించము యధావిధిగా కొనసాగిస్తాం ఖాళీగా ఉన్న స్థానాలనే భర్తీ చేస్తామని వారికి హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఏడు సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వారిని కూడా తొలగించారు. వజ్రకరూరు కేజీబీవీ ఎలిషమ్మ, సుధారాణి, నీలమ్మ, సరస్వతి, రాప్తాడు కేజీబీవీ మహా లక్ష్మి, పెద్దవడుగూరు కేజీ బీవీ విజయ లక్ష్మిలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదికలో వినతి పత్రం అందచేశారు. గత ఏడు సంవత్సరాలు నుంచి తక్కువ వేతనంతో పని చేస్తూ పనిలో అనుభవం కలిగిన ఎస్సీ, ఎస్టీ మహిళా సిబ్బందిని తొలగించడం అన్యాయం తక్షణమే వారందరినీ కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.

తొలగించిన వర్కర్లు

రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలి
- సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

రైతు సేవా కేంద్రాలలో యూరియా, ఎరువులు, పురుగుల మందులు, ప్రత్యామ్నాయ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా రైతులకు యూరియా 26,839 మెట్రిక్‌టన్నులు అవసరం ఉండగా, ఇంత వరకు 15,241 మెట్రిక్ టన్నులు పంపిణీ చేశారని ఇంకా 6827 మెట్రిక్ టన్నులు అవసరమని అధికారులు చెబుతున్నారన్నారు. ఈ క్రాప్ ఆధారంగా ఎరువులను పంపిణీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఇంత వరకు 10 శాతం కూడా పంట నమోదు కాలేదని రైతులకు ఈ క్రాప్‌తో సంబంధం లేకుండా ఎరువులను పంపిణీ చేయాలన్నారు. రైతు సేవా కేంద్రంలో యూరియాతో పాటు కాంప్లెక్స్ ఎరువులు, పురు గుల మందులు, ప్రత్యా మ్నాయ విత్తనాలు రైతులకు అందుబా టులో ఉంచాలన్నారు. అనంతరం తహశీల్దారు శేషారెడ్డి కి, మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్ కుమార్‌కు వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు చేనేత మధు, చికెన్ బాషా, రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శిలు చంద్రశేఖర్, భయ న్న, ఓబుళపతి, నారప్ప, రామ సుబ్బారెడ్డి, రవిరెడ్డి, భయన్న, ప్రభాకర్, నారాయణస్వామి, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక, ఆర్థికేతర, విద్యారంగ సమస్యలపై..
యుటిఎఫ్ చేపట్టిన రణభేరి ప్రచార జాతను విజయవంతం చేయండి - మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక మరియు ఆర్థికేతర విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈనెల 15న కర్నూలులో ప్రారంభమై 16వ తేదీన గుంతకల్లు ప్రాంతంలో మన జిల్లాకు ప్రవేశించనున్న రణభేరి ప్రచార జాతను ఉపాధ్యాయులందరూ జయప్రదం చేయాలని కోరుతూ రణభేరి ప్రచార జాత పోస్టర్స్‌ను ఆవిష్కరించన మాజీ ఎమ్మెల్సీ గెయానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రణభేరి జాత గుంతకల్లు నుండి ప్రారంభమై ఉరవకొండ రాయదుర్గం కళ్యాణ దుర్గం మీదుగా అనంతపురము చేరుకొని కళ్యాణ్ దుర్గం బైపాస్ నుండి బైక్ ర్యాలీ కలెక్టర్ ఆఫీస్ వరకు కొనసాగుతుంది. చివరగా ఫెర్రర్ విగ్రహం దగ్గర సమావేశం తో ఆరోజు జాత ముగించుకొని సత్యసాయి జిల్లాకు వెళుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తి అవుతున్నా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించకపోవ డం తగదన్నారు. ఎన్నికలకు ముందు కల్లి బొల్లి కబుర్లు చెప్పి ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వస్తున్న పాలకవర్గాలు తీరా అధికారంలోకి వచ్చాక ఉద్యోగుల ను విస్మరించడం పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య పరీక్షల మూల్యాంకన విధానాన్ని ఉపాధ్యాయులకే పరీక్షగా మార్చివేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయుల మినహాయించి బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేం దుకు తక్షణం చర్యలు చేపట్టాల న్నారు. లేనిపక్షంలో పోరాటాల కు సన్నద్ధమవు తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమో హన్, మోడల్ స్కూల్ శివానంద, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, కోటేశ్వరప్ప, సిఐటియు నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, హనుమంతురా యుడు, వివిధ మండలాల నాయకులు ఓబుళపతి, బికే నారాయణ, రమేష్, వెంకట్ నాయుడు, ఆదిశేషయ్య, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న యుటిఎఫ్ నేతలు

రూరల్ మండల టీడీపీ నాయకులతో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్
కీలక సమావేశం - సూపర్ సిక్స్‌సూపర్ హిట్ విజయవంతం చేయడంపై చర్చలు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 08 ప్రభాతవార్త:

సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ నేపథ్యంలో అనంతపురం రూరల్ మండల నాయకులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కీలక సూచనలు చేశారు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు ఏలూరు సాంబశివరావు, మన్నే సుబ్బారెడ్డి, ఆదోని కృష్ణమ్మ, పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. సభకు ఇక ఒక్కరోజు మాత్రమే గడువు ఉండ టంతో నాయకులు క్షేత్రస్థాయిలో జన సమీకరణ పై చర్చించారు. అనంతపురం నగరంలో సభ ఉండ టంతో రూరల్ వారికి చాలా దగ్గరగా.. అందునా రూరల్ మండలం చాలా పెద్దది కాబట్టి జనం ఎక్కువగా తరలి వచ్చేలా చూడాలని రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సూచించారు. దీనిని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు 164 మంది ఎమ్మెల్యేలు మీ సభలో పాల్గొంటారు కాబట్టి ఇది మనకు ఎంతో ప్రతిష్టాత్మకమని ఆయన సూచించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ గడిపిన ఎన్నికల్లో రూరల్ మండలంలో భారీ మెజార్టీతో గెలిపించాలని... అధికారంలోకి వచ్చిన తర్వాత మన ప్రాంతంలో జరుగుతున్న అతి పెద్ద సభ కావ డం వల్ల... దీని ని విజయవంతం చేసే బాధ్యత మనపై ఎక్కువగా ఉంద న్నారు. రూరల్ మండలం నుంచి 20వేల మందికి తగ్గకుండా జనం వచ్చేలా చూడాలని నాయకులకు సూచించారు. సభకు వచ్చే వారికి ప్రత్యేకంగా సూచనలు చేశారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజలందరికీ అందు తున్న నేపథ్యంలో ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూరల్ మండలం టిడిపి నాయకులతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం: సిపిఐ రవీంద్ర
- ఎరువులను అర్హులైన ప్రతి రైతుకీ సక్రమంగా పంపిణీ చేయాలి !

రాప్తాడు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా రైతు సంఘానికి ఎరువులను సక్రమంగా సరఫరా చేయాలని బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా దళారీల ప్రమేయాన్ని అరికట్టాలి అని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి డిమాండ్లతో వినతి పత్రం తాహశీల్దార్ విజయకుమారికి అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన వివిధ పంటలకు ప్రభుత్వం సరైన సమయంలో ఎరువులు సరఫరా చేయకుండా అరకొరగా కేటాయిస్తూ రైతులను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజా ప్రతినిధులు మాటలకు మాత్రమే రైతే రాజు, దేశానికి వెన్నెముక లాంటి వాళ్ళు అంటారు, రైతులను ఆదుకుంటాం రైతుల ప్రభుత్వం అంటారే తప్ప ఏమాత్రం కూడా రైతులు పట్టించుకోని పరిస్థితి ఇవాళ ఉంది.

అదేవిధంగా రైతులకు పంట సాగు కింద రూ.20000 కేటాయించాలని భవిష్యత్తులో రైతులతో పెద్ద ఎత్తున ఆందో ళన చేపడతామన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ఎం. చలపతి, సిపిఐ కాలనీ శాఖ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి విశ్రాంతి, రాప్తాడు గ్రామ శాఖ కార్యదర్శి రసూల్, లింగమయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులతో కలిసి తహశీల్దారు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నాయకులు

తహశీల్దారు విజయకుమారికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

తక్షణమే వాల్మీకులను ఎస్టీలుగా పునరుద్ధరించాలి
- చంద్రచెర్ల హరి డిమాండ్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

తక్షణమే వాల్మీకులను ఎస్టీలుగా పునరుద్ధరించాలని చంద్రచెర్ల హరి డిమాండ్ చేశారు. సోమవారం అనంతపురం జిల్లా రుద్రంపేట బైపాస్ వాల్మీకి కళ్యాణ మండపంలో పత్రికా విలేకరుల సమావేశంలో ప్రభుత్వాలు వాల్మీకులను మోసం చేస్తున్న తీరును ఎండగడుతూ వాల్మీకుల ఎస్టి అంశం పునరుద్ధరిస్తామని కూటమి ప్రభుత్వం వాల్మీకులను అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏర్పాటై 15 నెలలు గడుస్తున్నా సూపర్ సిక్స్ పథకాలు నిరుద్యోగ భృతి కావచ్చు, గ్యాస్ సిలిండర్లు కావచ్చు 20 లక్షల ఉద్యోగాలు కావచ్చు అమలు జరగలేదని కానీ ఈనెల 10వ తారీఖున సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకుకి విచ్చేస్తున్నటువంటి ముఖ్య మంత్రి ఉపముఖ్యమంత్రి ప్రభుత్వ పెద్దలను నిలదీస్తున్నామని చంద్రచర్ల హరి అన్నారు. ముఖ్యంగా అనంత పురం జిల్లాలో ఆర్ డి టి ఎఫ్ సి ఆర్ ఏ మరియు విద్య ఉద్యోగం ఉపాధి విషయాల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాంబ శివ, భానుకోట శివ, తిప్పయ్య, శ్రీకాంత్, విజయ్, శశి కుమార్, సాయినాథ్ ,పోతలయ్య మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చంద్రచెర్ల హరి డిమాండ్

మనం తినే ఆహారంపైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మనం తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్స్, పోటిన్, ఫైబర్, సూక్ష్మ పోషకాలు అన్నీ ఉండేలా చూసుకోవాలని స్థానిక యస్వీ డిగ్రీ,పిజి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి తెలియజేసారు. సోమవారం ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో జాతీయ పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. వివిధ రకాల ఇన్ఫెక్షన్లు, రోగాలను తరిమికొట్టేందుకు రోగ నిరోధక వ్యవస్థ ప్రోటీన్లు, లిపిడ్లు, కార్బోహైడ్రేట్లు ఖనిజాలు, ఫైబర్స్, విటమిన్లపై ఆధారపడి ఉంటుం దన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ.. సూక్ష్మపోషకాలైన విటమి న్లు, ఖనిజ లవణాలు శరీరానికి అత్యవసరమని ఇవి శరీరానికి తక్కువ మొత్తంలోనే అవసరమైనా శరీరంలో జరిగే క్రియలో కీలక పాత్ర పోషిస్తాయ న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో శ్రీనాథ్, బయోసైన్స్ విభాగం అధ్యాపకులు యస్.రిజ్వానా బేగం, జి.సాయి ప్రీతీ, మలీహా, కళ్యాణ్ చక్రవర్తి, సుమంత్, సుదర్శన్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆహారాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఘనంగా అక్షరాస్యత దినోత్సవం
- గ్రంథాలయంలో చదివి ఉద్యోగాలు సాధించిన టీచర్స్‌కు సన్మానం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమంను సోమవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంను పురస్కరించుకొని స్థానిక కెఎస్ఆర్ హై స్కూల్‌లో పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గల ఆడిటోరియంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా డా.బృంద, ఎఎఓ, సీనియర్ ఆడిటర్ పాల్, రిటైర్డ్ టీచర్ శ్రీరాములు, డా.రామలింగయ్య, రిటైర్డ్ డిఎస్పీ ఎక్సయిస్ హరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..అందరు అక్షరాస్యులుగా రానించి నూరు శాతం అక్ష రాస్యతను సాధించాలని ఉద్గాటించారు. అదేవిధంగా ఇటీవల దీపావళి నందు అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదివి టీచర్ ఉద్యోగాలు సాధించిన 9 మంది హరీష్, హరికృష్ణ, రాజేష్,పవన్ కళ్యాణ్, నందకిషోర్, సోమశేకర్, వీణ, ఆంజనేయులు, రాఘవరెడ్డి ఉద్యోగుల టీచర్లకు ఘనంగా సన్మానించారు.

అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించిన వైసీపీ శ్రేణులు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నేడు మంగళవారం తలపెట్టబోయే రైతుపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బుక్కరాయసముద్రం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గువ్వల శ్రీకాంతురెడ్డి,మండల రైతు విభాగం అధ్యక్షులు జయరామిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు అన్నదాత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంతురెడ్డి మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. అరకొరత సాగుతో పంటలు సాగుచేస్తే రైతులకు యూరియా దొరక తీవ్రంగ నష్టపోతున్నారు.గంటల తరబడి క్యూ లైన్స్‌లో వేచి వుండాల్సి వస్తాఉంది. కొన్ని చోట్ల యూరియా కోసం మహిళలు గొడవ పడుచున్నారు. పంటలకు అధిక పెట్టుబడులతో తీవ్రంగానష్టపోతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు.రైతాంగ సమస్యల పై వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రైతుపోరు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మండలం నుంచి భారీ ఎత్తున రైతులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పార్వతి,వైసీపీ నాయకులు పూల నారాణస్వామి,గాంధీనగర్ ఆది,మండల యువజన అధ్యక్షలు పూల రంగా,చికెన్ నారాయణస్వామి,బుల్లే రాజా,పూల రవి,వరికూటి కాటమయ్య,క్రాంతిరెడ్డి,సత్తి,రఘు,సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత పోరు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైసీపీ శ్రేణులు

రేపు నిర్వహించే సూపర్ సిక్స్-సూపర్‌హిట్ మహాసభకు వడ్డెర్లు తరలిరండి
- వడ్డెర్ల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ చేస్తున్న కృషి మరువలేనిది
- వడ్డెర్ల సంఘం రాష్ట్ర, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు దేవళ్ల మురళి, కుంచపు వడ్డే వెంకటేశులు

అనంతపురం సెప్టెంబరు 08 ప్రభాతవార్త

సూపర్ సిక్స్-సూపర్ హిట్ మహాసభకు ఉమ్మడి అనంతపురం జిల్లాల నుంచే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర్లు తరలిరావాలని, వడ్డెర్ల సంక్షేమానికి గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే కాకుండా ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సైతం పెద్దపీట వేస్తోందని వడ్డెర్ల సంఘం రాష్ట్ర, ఉమ్మడి అనంతపురం జిల్లాల అధ్యక్షులు దేవళ్ల మురళి, కుంచపు వడ్డే వెంకటేశులు పేర్కొన్నారు. సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 10న అనంతపురం నగరంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే విజయోత్సవ మహాసభకు వడ్డెర్లు అత్యధికంగా తరలిరావాలని కోరారు. తెలుగుదేశం పార్టీ వడ్డెర్ల సంక్షేమ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి గెజిట్‌లో అమలు చేసిన ఘనతతోపాటు కొండ క్వారీలల్లో మృతి చెందిన వారికి ప్రమాద బీమా అందజేయడంతో పాటు ఆదరణ పథకం కింద పని ముట్లు పంపిణీ వడ్డెర్ల జీవనోపాధికి కృషి చేస్తున్న విషయం తెలిసిందేనన్నారు. ఈ తరహాలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అనతికాలంలో అమలు చేసిందని, గత ప్రభుత్వం చేసిన అప్పులు రూ.వేల కోట్లు వున్నప్పటికీ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆర్థిక ఇబ్బందులు వున్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కూటమికే దక్కిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు మంజునాథ్, కోశాధికారి సుధాకర్, శింగనమల వడ్డెర సంఘం అధ్యక్షుడు పిట్ల రవీంద్ర, నగర అధ్యక్షులు ఓం నమశ్శివాయ, బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శులు కిష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వడ్డెర సంఘం నాయకులు

కేంద్ర ప్రభుత్వం ఆర్డీటికి ఎఫ్‌సిఆర్ఏని కొనసాగించాలి
- పాదయాత్రకు సంఘీభావం తెలిపిన ఏటిఎఫ్ అధ్యక్షుడు వెంకటరామయ్య

అనంతపురం సెప్టెంబరు 08 ప్రభాతవార్త

ఆర్డీటికి కేంద్ర ప్రభుత్వం తక్షణం ఎఫ్‌సిఆర్ఏని కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ చేపట్టిన పాదయాత్రకు అనంతపురం ఉమ్మడి జిల్లా ఏకలవ్య ట్రైబల్ ఫెడరేషన్ (ఏటిఎఫ్) అధ్యక్షుడు వై.వెంకటరామయ్య మద్దతు తెలియజేశాడు. ఈ నెల5న జిల్లా సరిహద్దు ప్రాంతమైన ఊబిచెర్ల గ్రామ జాతీయ రహదారి నుంచి సేవ్ ఆర్డీటి-సేవ్ 'అనంత' నినాదంతో మహా పాదయాత్రను ప్రజా ఉద్యమ నేత సాకే గోవింద్ ప్రారంభించి గుత్తి,పామిడి, గార్లదిన్నె మీదుగా సోమవారం సోములదొడ్డికి చేరుకోగా, ఆయనకు మద్దతుగా ఎటిఎఫ్ సంఘీభావం వ్యక్తం చేస్తూ పాదయాత్రలో కలెక్టర్ కార్యాలయం వరకు పాల్గొంది. పాదయాత్ర 4వ రోజు తడకలేరు వద్ద అశ్వర్థనారాయణ గుడి నుంచి మార్కెట్ యార్డు మీదుగా స్థానిక జెడ్పీ కార్యాలయం వద్ద వున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కలెక్టరేట్‌కు చేరుకుని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లా డుతూ 1969లో కరువు జిల్లాలో ఆర్డీటి స్థాపించి గ్రామీణ ప్రాంత బడగు, బలహీన వర్గాలతో పాటు హరిజన, గిరిజనలకు సంక్షేమమే ధ్యేయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి విద్య, వైద్యంతో పాటు రైతులు సంక్షేమానికి చేసిన కృషి కరువు జిల్లా వాసులు మరువలేనిదని, తక్షణం ఎఫ్‌సిఆర్ఏని పునరుద్ధరించేలా ప్రభుత్వం తరపున ఒత్తిడి తీసుకురావాలని నాయకులు వినతిపత్రంలో అందజేశారు.

ర్యాలీలో పాల్గొన్న ఏటిఎఫ్ అధ్యక్షుడు వెంకటరామయ్య తదితరులు

యథేచ్ఛగా నిషేధిత కలుపు మందు విక్రయాలు..!
గత నెలలో సీజ్ చేసినా రెచ్చి పోతున్న వ్యాపారులు
వ్యవసాయ నిఘా కళ్లకు గంతలు..రహస్యంగా అమ్మకాలు సాగిస్తున్న వ్యాపారులు

గార్లదిన్నె సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

:గార్లదిన్నె మండలంలో విచ్చలవిడిగా గ్లైఫోసెట్ అమ్మకాలు కొనసాగిస్తున్నారు..కల్లూరు గ్రామంలో బహిరంగంగా షాప్ లో నిల్వ ఉంచి వేరే రాష్ట్రాలకు చెందిన 5 లీటర్ల గ్లైఫోసెట్ 2600రూపాయలకు రైతులకు విక్రయిస్తున్నారు.. ఇది పంట పొలాల్లో కలుపు నివారణ మందు ఈ మందు వినియోగం వల్ల పంట పొలాలు నిస్సారం అవ్వడమే కాకుండా ప్రజలు క్యాన్సర్ వంటి జబ్బుల బారిన పడుతున్నారని పరిశోధనలో వెలుగు చూసింది.. దీంతో రెండేళ్ల క్రితం ఈ మందును కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. దీనిని విక్రయిస్తే చట్టపరంగా శిక్షార్హులు అవుతారు. అధిక లాభాల ఆశతో వ్యాపారులు కొందరు రహస్యంగా విక్రయాలు చేస్తున్నారు. రైతుల్లో అవగాహన లేక దీనిని పిచికారి చేస్తున్నారు.

నివారించాల్సిన వ్యవసాయ నిఘా యంత్రాంగం గాంధారిపాత్ర పోషించడం విమర్శలకు తావిస్తోం ది..మిరప,వరి వంటి వ్యసాయ పంటలు ఉద్యాన పంటల్లో కలుపు నివారణ కోసం సుమారు 50 రకాలకు పైగా మందులు ఉన్నాయి.అనుమతి పొందిన మందుల వల్ల భూమికి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదు. అయితే గ్లైఫోసెట్ కలుపు నివారణ మందు పిచికారి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుండడంతో ప్రభుత్వం వాటి అమ్మకాలను పూర్తిగా నిషేధించింది. రసాయన ఎరువు డీలర్లు విక్రయిస్తే లైసెన్సు రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని వ్యవసాయ నిపుణులు అంటున్నారు. నిషేధిత మందుల విక్రయాలపై నిబంధనలు కఠినంగా ఉన్నా ధనార్జనతో కొందరు వ్యాపారులు నిఘా కళ్లకు చిక్కకుండా యథేచ్ఛగా అమ్మకాలు చేస్తు న్నారు.గత నెలలో కురిసిన వర్షాలకు పొలాల్లో తుంగ,గరిక వంటి కలుపు మొక్కలు పెరిగాయి. దీని నివా రణకు రైతులు విచ్చలవిడిగా కలుపు నివారణ మందులు పిచికారి చేస్తున్నా రు...గత నెలలో మండల కేంద్రంలోని గుడ్డాలపల్లి గ్రామంలోని అక్రమంగా కొంతమంది రైతులు కొద్ది రోజుల నుంచి నిషేధించిన కలుపుమందు గ్లైఫోసేట్ అమ్ముతున్నారన్న సమాచారాన్ని తెలుసుకున్న అనంతపురం సహాయ వ్యవ సాయ సంచాలకులు జిఎం అల్తాఫ్ అలీ ఖాన్ మరియు సిబ్బందతో కలిసి శుక్రవారం గుడ్డాలపల్లి గ్రామంలో దాడులు నిర్వహించగా ఒక రైతు ఇంటి దగ్గర 2 డబ్బాలు (ఒక్కో టి 5లీటర్లు) దొరికాయి వాటిని స్వాధీనం చేసు కున్నారు..అయినప్పటికీ మండలంలో గుట్టుగా గ్లైఫోసేట్ అమ్మకాలు నిర్వహిస్తున్న వాటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి...

గత నెలలో సీజు చేసిన మందులు

షాప్ లో నిల్వఉంచిన గ్లైఫోసెట్ డబ్బాలు..

బహిరంగ సభ ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ట్రాన్స్కో జిల్లా సూపరిండెంట్ శేషాద్రి శేఖర్

అనంతపురం కలెక్టరేట

అనంతలో ఈ నెల 10న ముఖ్యమంత్రి " సూపర్‌సిక్స్" సభను విజయవంతం చేద్దాం

- విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యేలు కందికుంట, ధూళిపాల నరేంద్ర

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

సమావేశంలో మాట్లాడుతున్న సిఎం సభ పరిశీలకులు దూళిపాల నరేంద్ర

విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు

కదిరి,
సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో ఈనెల 10న జరిగే రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడు సూపర్‌సిక్స్ సభను విజయవంతం చేద్దామ ని ఎమ్మెల్యేలు కందికుంట వెం కట ప్రసాద్, దూళిపాల నరేం ద్రలు పిలుపు నిచ్చారు. సోమ వారం మదనపల్లి రోడ్డులోని పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో సూపర్ సిక్స్-సూపర్ హిట్ సన్నాహక సమావే శాన్ని ఎన్‌డిఎ కూటమి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అధ్యక్షత వహిం చగా నియోజకవర్గ సీఎం సభ పరిశీలకులు ధూళి పాళ్ల నరేంద్ర రాష్ట్ర షాప్ చైర్మన్ అమినేని రవినాయుడు, రాష్ట్ర ఖాది, గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కెకె చౌదరి, నియోజకవర్గ పరిశీ లకులు వహీద్ హుస్సేన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంక టప్రసాద్ మాట్లాడుతూ.. 75 ఏళ్ల వయస్సులో కూడా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృ ద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు నవ యువకుడిలా పని చేస్తున్నా రని, ఆయనను ఆదర్శంగా తీసుకుని అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సభను విజయవంతం చేయాలన్నారు.

బహిరంగసభ రాష్ట్రానికి ఒక భవి ష్యత్తు, ఒక దిక్సూచి అన్నారు. సభను ప్రతి ఒక్కరు ప్రతి స్టాత్మకంగా తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు నెల నెల జీతాలు కూడా సరిగా చెల్లించకుండా ఉద్యోగుల సిబిల్ స్కోర్‌ను కూడా పాడు చేసినది సైకో జగనే అన్నారు. ఎన్నికల ముందు రూ.1000 పెన్షన్ ఫెంచుతామని ఐదేళ్ల ప్రభు త్వ పాలనలో పెన్షన్ పెంచుకుంటూ పోయారని విమర్శించారు. ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి, అధికారం లోకి వచ్చిన వెంటనే మొదటి నెల 1నే వాలెంటరీ వ్యవస్థ లేకుండానే కేవలం ఉదయం 6నుంచి 9 గంటలలోపే 90శాతంపెన్షన్లు పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుది అన్నారు. జగన్ హయాంలో పోలవరం పూర్తి చేసేందుకు బెట్టింగ్ బ్యాచ్‌లు, ఇరిగేషన్ మంత్రులుగా పని చేశారన్నారు. త్వరలోనే పోలవరం పూర్తి చేస్తామని జగన్ పగటి కలలు కన్నారే కానీ ప్రాజెక్టులు పూర్తి చేసింది ఏమీ లేదన్నారు. బాబు మొదలు పెట్టిన ప్రతి కార్యక్రమాన్ని మళ్లీ ఆయన అధికారంలోకి వచ్చాక పూర్తి చేస్తున్నారన్నారు. కదిరి బైపాస్ రోడ్డును మొదలు కొని పోలవరం వరకు, కుప్పానికి నీళ్లు ఇచ్చింది కూడా చంద్రబాబు అన్నారు. గత 20 ఏళ్ల ముందు రాజకీయానికి, ప్రస్తుత రాజకీ యాలకు పొంతన లేదని అధికారం చేపట్టాక ఏ నాయకుడికైనా బాధ్యతలు పెరుగుతాయన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థలు కుదేలైనప్పుడు, వ్యవస్థలు కుదేలైనప్పుడు వైసిపి రాక్షస ప్రభుత్వా నికి వ్యతిరేకంగాకదిరి నియోజకవర్గం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాదుడే బాదుడు అనే కార్యక్రమాన్ని మొట్టమొదటగా ప్రారంబి ంచామ న్నారు. అప్పటి ప్రభుత్వ హయాంలో ఎన్ని అక్రమ కేసులు బనాయించినా, ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా అన్ని ంటికీ ఎదురొడ్డి పోరాటం చేసింది కదిరి నియోజకవర్గమే అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024 నుంచి కదిరి నియోజకవర్గంలో పూర్తి స్తాయిలో మనస్సూ ర్తిగా అధికారాన్ని అనుభవి స్తున్నామన్నారు. 20 ఏళ్లుగా కార్యకర్తలు ఎన్ని కష్టాలు ఎదుర్కొ న్నా అదే ఉత్సాహంతో పని చేస్తున్నారని వారి ఉత్సా హమే తాము మచింత రెట్టింపుతో నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర మాట్లాడు తూ.. తెలుగు దేశం అధిష్టానం కందికుంట వెంకట ప్రసాద్‌కు ఏ పని అప్పచెప్పినా ఛాలెం జ్‌గా తీసుకుని రాష్ట్రంలోని ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. తాను చేసే పనిలో ఎవరైనా తలపెడితే సహించరన్నారు. జగన్ రాక్షస ప్రభుత్వానికి అంతమొందించేందుకు ప్రతి కార్యకర్త కష్ట పడ్డారని, పోలవరం కంటే హం ద్రీనీవా ద్వాఆర రైతులకు సాగు, తాగునీరు అందించేందుకు ముఖ్యమం త్రి కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలతో సూపర్ హిట్ అయిన సందర్భంగా ప్రభుత్వం చేసిన మం చిని ప్రజలకు తెలిపేందుకు ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు కదిరి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయ కులు, కార్యకర్తలు తరలి వచ్చి సూపర్‌సిక్స్ సూపర్ సక్సెస్ చేయాల నికో రారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్‌పర్సన్ దిల్లాదున్నీసా బాహుద్దీన్, మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, జనసేన ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పాలవల పవన్‌కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, వైస్ చైర్మన్లు మున్సిపల్ కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పల్లె నివాసానికి రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు స్వాగతం పలుకుతున్న పల్లె కుటుంబ సభ్యులు

తేనేటి విందులో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

అనంతపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యేలు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జయ నాగేశ్వర్ రెడ్డి, బండారు శ్రావణి, ఎమ్మెల్సీలు బీద రవి చంద్ర, రాంభూపాల్ రెడ్డి, మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటేష్, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటి మ డుగు కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి తది తరులు మాజీ మంత్రి నివాసంలో తేనీటి విందు స్వీకరిం చారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌తో పాటు కూటమి పార్టీకి సంబం ధించిన మంత్రులు ఎమ్మెల్యేలు ఈనెల 10న అనం తపురంలో నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్స వ సభకు విచ్చేస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి భారీ సక్సెస్ చేసే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు స్థానిక ప్రజాప్రతినిధులకు రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచించారు. అనంతలో నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తున్నామని, అందుకు తగిన విధంగా వాహనాల ఏర్పాటు సభ వేదిక సభా ప్రాంగణము వాహనాల పార్కింగ్ భోజనాలు, నీటి వసతి పెద్ద ఎత్తున చేపట్టాలని ఎమ్మెల్యేలకు తెలిపారు. అంతేకా కుండా ఎక్కడ ట్రా ఫిక్ సమస్య లేకుండా కూటమి పార్టీ కార్యకర్తలు పోలీసు లతో సహకరించాలని కోరారు.

అనంతరం పల్లె నివాసంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డాక్టర్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులతో ప్రత్యేకంగా మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో కేరళ మాజీ డిజిపి శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, శ్రీబాలాజీ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బా రావు, కళ్యాణ దుర్గం డీఎస్ మూర్తి, పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీ నాయకులు సామకోటి ఆది నారాయణ, వెంగళమ్మ చెరువు సింగల్ విండో అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పుల్లప్ప, నల్లమడ మండలం చిన్నపరెడ్డి, కూటమి పార్టీల కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కార్యక్రమంలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

- 10 వ తేదీన అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ నేపథ్యంలో 1 రోజు వాహనదారులు పోలీసులతో సహకరించండి - జిల్లా ఎస్పీ పి.జగదీష్

జిల్లా ఎస్పీ పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి , ఇతర ప్రజాప్రతినిధులు మరియు భారీ ఎత్తున ప్రజలు సదరు విజయోత్స వ సభలో పాల్గొనే అవకాశమున్నందున వాహనాల రాకపోకలు కొనసాగేందుకు పోలీసు వారు సూచించిన ఆంక్షలు తప్పకుండా పాటించి సహకరించాలని జిల్లా ఎస్పీ పి జగదీష్ విజ్ఞప్తి చేశారు .హైదరాబాద్ బెంగళూరు వైపు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియంపేట - బుక్కరాయసముద్రం - నాయనపల్లి క్రాస్ - నార్పల క్రాస్ - బత్తలపల్లి - ధర్మవరం - ఎన్ఎస్ గేట్ - ఎన్ హెచ్ 44 మార్గంలో ప్రయాణించాలి. కర్నూల్ తిరుపతి/చెన్నై వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా వడియంపేట - బుక్కరాయసముద్రం - నాయనపల్లి క్రాస్ - నార్పల క్రాస్ - బత్తలపల్లి - కదిరి - మదనపల్లె మార్గంలో ప్రయాణించాలి. బళ్లారి బెంగళూరు వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా చెల్లికేర - తుమ్మూరు - నెలమంగళ - బెంగళూరు మార్గంలో ప్రయాణించాలి. బెంగళూరు హైదరాబాద్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ నుండి కాకుండా ఎన్ఎస్ గేట్ - ధర్మవరం - బత్తలపల్లి - నార్పల క్రాస్ - నాయనపల్లి క్రాస్ - బుక్కరాయసముద్రం - వడియంపేట -ఎన్ హెచ్44 మార్గంలో ప్రయాణి ంచాలి .తిరుపతి/చెన్నై కర్నూల్ వెళ్లే వాహనాలు అనంతపురం టౌన్ తప్పించుకుని కదిరి - బత్తలపల్లి - నార్పల క్రాస్ - నాయనపల్లి క్రాస్ - బుక్కరాయసముద్రం - వడియంపేట -ఎన్ హెచ్44 మార్గంలో ప్రయాణించాలి.బెంగళూరు బళ్లారి వెళ్లే వాహనాలు అనంతపురం తప్పించుకుని బెంగళూరు - నెలమంగళ - తుమ్మూరు - చెల్లికేర మార్గంలో ప్రయాణి చాలని ఎస్పీ. పి జగదీష్ ఈ సందర్భంగా సూచనలు ఇచ్చారు.

సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు భారీగా తరలి రావాలి

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఏలూరి సాంబశివరావు పిలుపు - వైసీపీ నాయకుల దుష్ప్రచారానికి తెర దించేలా సమాధానం ఇవ్వాలి : పరిటాల సునీత - ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలి : ఏలూరి సాంబశివరావు - ఈ ప్రాంతంలో టీడీపీ బలాన్ని మరోసారి చూస్తున్నాం : మన్నే సుబ్బారెడ్డి

మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు

కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఈనెల 10న జరగనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభను సూపర్ సక్సెస్ చేద్దామని, ఈ సభకు భారీగా తరలిరావాలని రాప్తా డు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాప్తాడు కోఆర్డినేషన్ కమిటీ స భ్యులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి, ఆదోని కృష్ణమ్మ పిలుపునిచ్చారు. సోమవారం అనంతపు రంలో జరగనున్న సభకు సంబంధించి మండల కేంద్రమైన చెన్నె కొత్తపల్లి టిడిపి కార్యాలయంలోపార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. మండలం నుంచి ఎంత మంది వస్తారు, ఏ గ్రామం నుంచి ఎంత మంది వస్తారు, వారి కి వాహన, భోజన సౌకర్యం తదితర వాటిపై చర్చించారు. ఒక్క రాప్తాడు నియోజకవర్గం నుంచి 50వేల మందికి తగ్గకుండా జనం వస్తారనే అంచనా ఉందని, అంతకు మించి ఈ సభకు హాజరై దిగ్విజయం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లా డుతూ.. మనం అధికారంలోకి వచ్చిన నాటికి రాష్ట్ర ం ఎన్ని కష్టాల్లో ఉందో అంతా చూశారన్నారు.

అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో శ్రమించి.. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తు న్నా ంన్నారు. ఇందులో సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ చేశారన్నారు. అయితే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నా.. అది ప్రజలకు చెప్పుకోవడంలో విఫలమవుతు న్నారన్నారు. వైసీపీ నాయకుల ఇళ్లలో కూడా పథకాలు తీసు కుంటున్నారని, కానీ వాటిపై దుష్ప్రచారం మాత్రం ఆగడం లేదన్నారు. ఇక నుంచి అలాంటి వాటికి గట్టిగా సమాధానం చెప్పాలని, ఈనెల 10న జరగ బోయే సూపర్ సిక్స్ సభ నుంచి అది మొదలు కావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవ ర్గంలో పార్టీ క్రమశిక్షణ చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే సునీతమ్మ ఆధ్వర్యంలో అంతా సైనికుల్లా పని చేస్తున్నారన్నారు. ఈ ప్రాంతం ఇంత అభివృద్ధి కావడానికి ఎమ్మెల్యే సునీత కారణమన్నది స్పష్టంగా కనిపిస్తోం దన్నారు. ఈ ప్రాంతంలో పరిటాల బలం తెలిసే విధంగా సభకు జనం హాజరు కావాలన్నారు. దీనిని ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా తీసుకో వాల న్నారు. మరోవైపు ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నే సుబ్బా ండ్డి ఈనెల 10న జరగబోయే సభకు ముఖ్యమంత్రి చంద్రబా బు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ వస్తున్నారన్నారు. ఇంత పెద్ద సభ నిర్వహి స్తున్న నేపథ్యంలో ఇందులో రాప్తాడు నియోజకవర్గం పాత్ర ఎక్కు వగా ఉండాలన్నారు. ఈ ప్రాంతంలో పరిటాల కుటుంబాన్ని ఎంత గౌరవి స్తున్నారో నేను కళ్లారా చూశానన్నారు. ఒక మహిళా నాయకు రాలు నియోజ కవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రతి చోట ఆర్‌ఓ ప్లాంట్లు సొంత ంగా ఏర్పాటు చేయడం అన్నది చిన్న విషయం కాదన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ఇది మనం మాట నిలబె ట్టుకున్నందుకు చేసుకు ంటున్న సభగా భావిస్తూ పెద్ద ఎత్తున జనం వచ్చేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్ర మంలో, టిడిపి సీనియర్ నాయకులు యల్ నారాయణ చౌదరి, హిందూ పురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు దండు ఓబులేసు, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పార్కింగ్ స్థలాల్లో ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

వాహనాల పార్కింగ్ స్థలాలను పరిశీలిస్తున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 08 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో సోమవారం సాయంత్రం నగరంలోని అనంతపురం బెంగుళూరు జాతీయ రహదారిలో గ్రీన్ చిల్లీ రెస్టారెంట్ దగ్గరలో, వైఎస్ శివారెడ్డి అర్బన్ కౌంటీ, ప్రసన్నాయనపల్లి రైల్వేస్టేషన్ పక్కన, తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న పలు పార్కింగ్ స్థలాలలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు.

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పార్కింగ్ స్థలాల్లో ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని, పార్కింగ్ ప్రాంతాలకు ఎంపిడిఓలను, మండల సర్వేయర్ లను, విలేజ్ సర్వేయర్ లను నియమించాలన్నారు. పార్కింగ్ స్థలాల్లో మార్కింగ్ చేయా లని, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, శుభ్రం చేయాలని, రోలింగ్ చేయడం, పోల్స్ తొలగించడం, లెవెలింగ్, ఎంట్రీ, ఎగ్జిట్ ఏర్పాటు చేయాలని, మార్కింగ్ చేయడం వేగం గా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్ర మంలో ఫారెస్ట్ సెటిల్మె ంట్ అధికారి జి.రామకృ ష్ణారెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, పీఆర్ ఎస్ఈ సుబ్బారాయుడు, సర్వే ఎడి రూప్ల నాయక్, తహసీల్దార్ హరికుమార్, మండల సర్వే యర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి బహిరంగసభకు వేలాదిగా తరలిరండి - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఈనెల 10న అనంతపురం నగరంలో నిర్వహించనున్న ముఖ్య మంత్రి భారీ బహిరంగసభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పిలుపు నిచ్చారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్స వ సభకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌లు హాజరుకా నున్నట్లు తెలిపారు. విజయోత్స వ సభకు సంబంధించి సోమవారం స్థానిక గుంతకల్లప్ప కళ్యాణ మండపంలో నిర్వహించిన సన్నా హక సమావే శానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలను కేవలం 15 నెలల్లోనే పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఏకకాలంలో పిం ఛన్లు పెంచడమే కాకుండా తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, దీపం-2 కింద మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ కింద రైతన్నల ఖాతాలో డబ్బులు జమ చేశామన్నారు. ముఖ్యమంత్రి సభకు నియోజకవర్గం నుండి 40 వేల మందిని తరలించ డమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. దాదాపు 300 బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పామిడి వద్ద భోజన సౌకర్యం కల్పిం చినట్లు తెలిపారు. అంతకుముందు బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ రాంప్ర సాద్, ఎంఎల్‌సి ఆళ్లపాటి రాజాలు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్య మంత్రి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. గత పాలకుల హయాంలో 8 కోట్ల తో నిర్మించిన ప్రజావేదికను కూల్చడంతోనే అరాచక పాలన ప్రారం భమైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ఇన్ చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షులు గుణశేఖర్, మండల అధ్య క్షులు రామన్నచౌదరి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కెసి హరికుమార్, బండారు ఆనంద్, నాయకులు తలారి మస్తానప్ప, జెడ్‌పిటిసి కదిరప్ప, మున్సిపల్ కౌన్సె ల్‌సభ్యులు బిఎస్. కృష్ణారెడ్డి, ఫజులు, బిజెపి నాయకులు హరిహర నాథ్, జనసేన పార్టీ నాయకులు మణికంఠ, బండి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ : ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా 33 మంది లబ్ధిదారులకు గాను 15.61 లక్ష లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్య మంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే గు మ్మనూరు జయరాంకు కృతజ్ఞతలు తెలిపారు.

'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభను గ్రాండ్ సక్సెస్ చేద్దాం..!

-ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ -హాజరైన నియోజకవర్గ పార్టీ పరిశీలకులు, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు -ఉరవకొండలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశం

పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొనే ఈనెల 10వ తేదీన జిల్లా కేంద్రంలో అనంతపురంలో జరిగే 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' సభను కడపలో జరిగిన పార్టీ మహానాడుకు మించి గ్రాండ్ సక్సెస్ చేద్దామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఉరవకొండ పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణంలో పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించగా పార్టీ నియోజకవర్గ పరిశీలకులు, మాజీ మంత్రి పతి పాటి పుల్లారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యా వుల కేశవ్ మాట్లాడుతూ సభను విజయవంతం చేయడానికి సకల సదుపా యాల తో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి గ్రామాల నుండి జలాన్ని పెద్దఎత్తున సమీకరించి సభకు పిలుచుకొని రావాల న్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూటమి తరపున ఎన్నిక ల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని కేవలం 15 నెలల్లో అమలు చేయడం జరిగిందని ఇందుకు కేంద్ర సహకరించిన విషయాన్ని ప్రజలకు తెలియజేయా లన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ఆర్థిక విధ్వంసం, సంక్షోభం సృష్టి ంచారని ఆ విషయాలను ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా యూరి యా కొరత లేకున్నా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై బురదచల్లెందుకు ప్రయత్ని స్తోందని దీన్ని తిప్పికొట్టాలన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను కేవలం 100 రోజుల్లో పూర్తి చేసి 10 పంపులతో నీటి ఎత్తిపోతలు చేపట్టడం చారి త్రాత్మకమన్నారు. నియోజకవర్గ పరిశీల కులు పత్తిపాటి పుల్లారావు మాట్లా డుతూ నియోజకవర్గం నుండి పెద్దఎత్తున జనం సభకు తరలిరా వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్‌ను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేద్దాం

అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె.ఎల్.మురళీధర్

అనంతపురం వైద్యం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఈనెల 10వ తేదీన అనంతపురం నగరంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవం తం చేయాలని అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ కోరారు సోమవారం బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంకు డైరెక్టర్లు ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు శ్రమించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని,సిఎం నారా చంద్రబ